

పరీక్ష కేంద్రం వద్ద అభ్యర్థులను తనిఖీ చేస్తున్న అధికారులు

పట్టణంలో ప్రశాంతంగా ఐసెట్ పరీక్ష

మావల, జూన్ 8(ఆంధ్రజ్యోతి): ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఐసెట్ ఆదిలాబాద్‌లో ఆదివారం ప్రశాంతంగా ప్రారంభమైంది. నలంద కళాశాలలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయగా అభ్యర్థులు గంట ముందుగానే కేంద్రానికి చేరుకున్నారు. దీనిలో భాగంగా వారిని క్షుణంగా పరిశీలించి కేంద్రంలోకి అనుమతించారు. అదేవిధంగా ఐసెట్ పరీక్షను మూడు సెషన్లలో నిర్వహిస్తున్నారు. ఆదివారం ఉదయం సెషన్‌లో వంద మందికి గాను 93 మంది హాజరయ్యారు. అదేవిధంగా మధ్యాహ్నం నిర్వహించిన సెషన్‌లో వంద మందికి 91 మంది హాజరు అయినట్లు చీఫ్ సూపరింటెండెంట్ పున్నారావు తెలిపారు.



» రూ.వెయ్యి కోట్ల వ్యయంతో తాగునీరు అందించేందుకు ప్రణాళిక
» 366 గిరిజన గ్రామాల కోసం తాగునీటి పైపులైన్లు
» కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు రాగానే పనులు
» 'మిషన్ భగీరథ' ద్వారా అంతంత మాత్రంగానే..
» రక్షిత మంచినీరు అందక ఇబ్బందులు
» కలుషిత నీరు తాగుతూ అనారోగ్యం పాలవుతున్న ఆదివాసీ, గిరిజనులు

గిరిజన గ్రామాలకు.. గోదావరి జలాలు

ఉట్నూర్, జూన్ 8(ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ జిల్లాలోని ఖానాపూర్ నియోజకవర్గంలో ఉన్న గిరిజన గ్రామాలకు వెయ్యి కోట్ల రూపాయలతో గోదావరి నుంచి తాగునీరు అందించడానికి కార్యాచరణ జరుగుతుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి సీఎం దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నేతృత్వంలో ఏర్పాటు చేసిన రక్షిత మంచినీటి పథకాల ద్వారా గిరిజన గ్రామాలకు తాగునీరు అందుబాటులోకి రావడం లేదని.. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ ఆధ్వర్యంలో ఉట్నూర్, ఇంద్రవెల్లి, సిరికొండ మండలాల్లో గల 366 గిరిజన గ్రామాలకు శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు నుంచి నిర్మల్ ఆదిలాబాద్, ముథోల్ నియోజక వర్గాలకు తాగునీరు అందిస్తున్న విధంగా ఏజెన్సీ గ్రామాలకు కూడా తాగునీరు అందించాలని భావించారు. ప్రతియేటా వేసవి కాలంతో పాటు ఏడాది పొడవునా ఆడ ప్రాజెక్టు నుంచి నిర్మించిన మిషన్ భగీరథ పైపులైన్ల ద్వారా సక్రమంగా తాగునీరు రాకపోవడంతో ఏజెన్సీ గ్రామాల గిరిజనులు, గిరిజనేతరులు ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తించిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్ వెయ్యి కోట్ల రూపాయలతో గోదావరి నీరు అందుబాటులోకి తెస్తే గిరిజన గ్రామాల తాగునీటి సమ్యలు దూరమవుతాయని భావించారు. దీనికి సంబంధించి కార్యాచరణ కూడా సిద్ధం చేశారు.

రక్షిత నీరు అందక ఇబ్బందులు

కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని ఆడ ప్రాజెక్టు నుంచి మిషన్ భగీర పథకం ద్వారా మంచి నీరు అందించాలని భావించారు. ఆడ ప్రాజెక్టు నుంచి కెరమెరి గుట్టల మీదుగా వేసిన పైపులైన్ల ద్వారా రక్షిత నీరు గిరిజన గ్రామాలకు అంతంత మాత్రమే వస్తుండడంతో పాటు ప్రతినిత్యం ఎక్కడో ఒకచోట పైపులైన్లు పగిలిపోయి గిరిజన గ్రామాలకు రక్షిత నీరు అందకపోవడంతో ఉమ్మడి జిల్లాలోని జైనూరు, సిర్పూర్(యు), లింగాపూర్, నార్నూర్, గాదగూడ, ఉట్నూర్, ఇంద్రవెల్లి, సిరికొండ మండలంలోని గ్రామీణ ప్రజలకు మిషన్ భగీరథ నీరు అంతంత మాత్రమే అందుతున్నట్లు అధికార యంత్రం గుర్తించింది. దీంతో కలుషిత నీరు తాగుతున్న ఏజెన్సీలోని పలు గ్రామాల ప్రజలు తరచూ అనారోగ్యానికి గురవుతున్నారు. ఆడ ప్రాజెక్టు నుంచి ఏజెన్సీ ప్రాంతాలలోని గ్రామాలకు నిర్మించిన మిషన్ భగీరథ పైపులైన్ల నిర్మాణంలో అనేక అక్రమాలు చోటు చేసుకుని ఇటు కాంట్రాక్టర్లు, అటు అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించడంతో పైపులైన్లు చెడిపోవడం వల్ల ప్రభుత్వం ఆశించిన ఆశయం నెరవేరలేదు.



● కుమ్మరికుంటలో బోరు ద్వారా నీరు సేకరిస్తున్న ఆదివాసీ, గిరిజనులు

366 గిరిజన గ్రామాల కోసం..

ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ ఆలోచన మేరకు గ్రామీణ నీటి పారుదల శాఖ అధికారులు 366 ఏజెన్సీ గ్రామాలకు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గోదావరి జలాలను ఉపయోగించి ఉట్నూర్ మండలంలో 190 గ్రామా లకు, సిరికొండ మండలంలో 55 గ్రామాలకు, ఇంద్రవెల్లి మండలంలో 119 గ్రామాలకు

(తరువాయి 6వ పేజీలో...)

ప్రతిపాదనలు పంపించాం

: శ్రీనివాస్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ, ఉట్నూర్



ఆడ ప్రాజెక్టు నుంచి నిర్మించిన పైపులైన్ల ద్వారా గిరిజన గ్రామాలకు సక్రమగా రక్షిత నీరు రావడం లేదని గుర్తించిన ఎమ్మెల్యే బొజ్జుపటేల్ ఆదేశాల మేరకు రూ. వెయ్యి కోట్ల అంచనాలతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గోదావరి నీటిని మిషన్ భగీరథ పథకం ద్వారా అందించడానికి కృషి జరుగుతుంది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం.

ఏజెన్సీ ప్రజలకు రక్షిత నీరు అందుబాటులోకి వస్తుంది

: వెడ్మ బొజ్జుపటేల్, ఎమ్మెల్యే, ఖానాపూర్



ఉమ్మడి రాష్ట్రంలో నిర్మించిన ఆడ ప్రాజెక్టు నుంచి ఖానాపూర్ నియోజకవర్గంలోని సిరికొండ, ఇంద్రవెల్లి, ఉట్నూర్ మండలాల ప్రజలకు సక్రమంగా రక్షిత నీరు అందడం లేదు. అందినా సరిపోవడం లేదు. ఫలితంగా గిరిజన గ్రామాల ప్రజలు వర్షాకాలంలో కలుషిత నీరుతాగి అనారోగ్యానికి గురవుతున్నారు. ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ఉండడానికి గోదావరి నీరు అందిస్తే బాగుంటుందని భావించాం. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు రాగానే ఏజెన్సీ గ్రామాల ప్రజలకు రక్షితనీరు అందుబాటులోకి వస్తుంది.



మాట్లాడుతున్న ఆత్రం భుజంగ్ రావు

కులమతాలకు అతీతంగా మానవహక్కుల వేదిక : రాష్ట్ర అధ్యక్షుడు

ఉట్నూర్, జూన్ 8(ఆంధ్రజ్యోతి): కుల మతాలకు అతీతంగా మానవ హక్కుల వేదిక పని చేస్తుందని రాష్ట్ర అధ్యక్షుడు ఆత్రం భుజంగ్‌రావు అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి సర్వసభ్య సమావేశం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఆదివాసీ భవనంలో ఆదివారం ఉమ్మడి జిల్లా స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు ఆత్రం భుజంగరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హక్కుల కార్యకర్తలు కులం, మతల, బంధుత్వ పక్షపాతం లేకుండా బాధితుల పక్షాన నిలబడి పని చేయాలని అన్నారు. హక్కుల కార్యకర్తలు ధ్యేయంగా ఉండాలని, ఏదైనా సమస్య పై నిజ నిర్ధారణ చేశాకే మాట్లాడాలని కోరారు. అనంతరం వక్తలు పలు విషయాల పై సభ్యులకు అవగాహన కల్పించారు. భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కుల పై న్యాయవాది, ఉమ్మడి కరీంనగర్ జిల్లా హెచ్‌ఆర్‌ఎఫ్ ప్రధాన కార్యదర్శి పందిళ్ల రంజిత్‌కుమార్ వివరించారు. మానవ హక్కుల వేదిక అవగాహన ఆచరణ రూపాలు అనే అంశంపై ఉమ్మడి వరంగల్ జిల్లా హెచ్‌ఆర్‌ఎఫ్ ప్రధాన కార్యదర్శి వి.దిలీప్ అవగాహన కల్పించారు. మానవ హక్కుల భావన, చరిత్ర అంశంపై రాష్ట్ర అధ్యక్షుడు ఆత్రం భుజంగరావు, ప్రధాన కార్యదర్శి డా.ఎస్. తిరుపతయ్యలు వివరించారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జీ, సంవిధాన్ బచావో ప్రోగ్రామ్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఆత్రంసుగుణక్క ప్రత్యేక ఆహ్వానితురాలిగా హాజరై భారత రాజ్యాంగం, మహిళల హక్కులను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన హెచ్‌ఆర్‌ఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సుజిత్‌ఖాన్, వెంకటేశ్వర్, అవినాశ్, సిడాం తిరుపతి, నగేష్, శ్యామ్‌రావ్, జ్ఞానేశ్వర్, జ్యోతిరాం, రంగయ్య, జగన్ సభ్యులు వివిధ ప్రజా సంఘాల నాయకులు నేతావత్ రాందాస్, సిడాం జంగుదేవ్, గేడం గోవిచంద్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మాగంటి మరణం బాధాకరం

● బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్

నేరడిగొండ, జూన్ 8(ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, హైదరాబాద్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాగంటి గోపినాథ్ మరణం బాధాకరమని బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే అనిల్ మాట్లాడుతూ మాగంటి మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మాగంటి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన మరణం భారత రాష్ట్ర సమితికి తీరని లోటని ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ పేర్కొన్నారు.

● ఎమ్మెల్యే మృతి పట్ల మాజీ మంత్రి సంతాపం

ఆదిలాబాద్ అర్బన్: జూబ్లిహిల్స్ శాసనసభ్యులు, బీఆర్ఎస్ హైదరాబాద్ నగర శాఖ అధ్యక్షుడు మాగంటి గోపినాథ్ ఆకాలమృతి పార్టీకి తీరని లోటు అని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. ఈ సందర్భంగా ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం మాజీ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా జూబ్లిహిల్స్ నియోజకవర్గానికి, ప్రజలకు విశేష సేవలందించారని అన్నారు. ఆయన అకాల మరణం బీఆర్ఎస్‌కు తీరని లోటు అని అన్నారు. గోపినాథ్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.



ఉట్నూర్ ఆసుపత్రిలో రోగులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు : ఎమ్మెల్యే బొజ్జు

ఉట్నూర్, జూన్ 8(ఆంధ్రజ్యోతి): ఉట్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆదివారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితుల పై ఆరా తీశారు. అనంతరం ఎమ్మెల్యే బొజ్జుపటేల్ ఆరోగ్య పరీక్షల్లో భాగంగా బీపీని చెకప్ చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలను అందిస్తుందని అన్నారు. అన్ని రకాల సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు ప్రభుత్వ ఆసుపత్రులలో చికిత్సలు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యాన్ని అందించాలని డాక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అబ్దుల్ ఖయ్యుం, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పదవి ఇవ్వాలి

● లంబాడాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు

నేరడిగొండ, జూన్ 8(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పనికి రాని పదవులను లంబాడాలకు అంటపెట్టి లంబాడా జాతి ప్రజలను అణగదొక్కుతున్న కాంగ్రెస్ ప్రభు త్వం అని లంబాడాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు మహేందర్‌జాదవ్ ఆరోపించారు. మండలకేంద్రంలో ఆయన ఆదవారం విలేకరులతో మాట్లాడుతూ ఆదివాసీ గిరిజన లంబాడీ జాతికి గిరిజన శాఖ మంత్రి పదవి ఇవ్వక పోవడం చాలా బాధాకరమని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర యావత్ బంజారా సమాజాం ఈ విషయాన్ని గమనించాలన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం బంజారా జాతికి చేస్తున్న మోసాన్ని గమనించాలన్నారు. బంజారా సమాజానికి గిరిజన మంత్రి పదవి ఇవ్వని ఎడల వచ్చే స్థానిక సంస్థ ఎన్నికలలో బంజార జాతి సత్తా ఏంటో చూపెట్టగలరని మహేందర్‌జాదవ్ యావత్ ఈ సందర్భంగా బంజారా సమాజానికి గుర్తు చేశారు.

ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

ఆదిలాబాద్ అర్బన్, జూన్ 8(ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ రూర్ మండలం చాందా గ్రామంలో నూతనంగా నిర్మించిన రేణుక ఎల్లమ్మ ఆలయంలో ఆదివారం పెద్దసంఖ్యలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీనిలో భాగంగా ఆలయాన్ని సామాజిక కార్యకర్త ముడుపు మౌనిష్‌రెడ్డి ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆయనతో పాటు పలువురు నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.వీరి వెంట కిరణ్, రాజేశ్వర్, సురేందర్‌రెడ్డి, ఆశన్న యాదవ్, దినేష్‌రెడ్డి, వైభవ్‌రెడ్డి, అతర్వ, తదితరులు పాల్గొన్నారు.



ఎల్లమ్మ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



క్రీడాకారులకు టీ షర్టులను పంపిణీ చేస్తున్న బాలూరి గోవర్ధన్‌రెడ్డి



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు

నేటి నుంచి రాష్ట్ర స్థాయి హాకీ పోటీలు

● ఏర్పాట్లను పరిశీలించిన ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు

ఆదిలాబాద్ అర్బన్, జూన్ 8(ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో ఈ నెల 9వ తేదీ నుంచి 11వ తేదీ వరకు మూడు రోజుల పాటు జరిగే రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్స్ హాకీ టోర్నమెంట్‌కు ఏర్పాట్లు పూర్తి చేశామని ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాలూరి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. దీనిలో భాగంగా ఆదివారం ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలించి జిల్లా జట్టుకు దాతల సహకారంతో సమకూరిన టీ షర్టులను ఆయన అందించారు. ఈ సందర్భంగా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలూరి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో నిర్వహించే రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్స్ హాకీ టోర్నమెంట్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. అంతేకాకుండా సుదూర ప్రాంతాల నుంచి వచ్చే హాకీ క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతులు కల్పించామని తెలిపారు. పది జిల్లాల నుంచి క్రీడాకారులు వస్తారని, ఇప్పటి వరకు పలు జిల్లాల క్రీడాకారులు రిపోర్టు చేశారన్నారు. సోమవారం సాయంత్రం ఐదు గంటలకు ఎంపీ గోడం నగేష్, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ముఖ్య అతిథులుగా హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభిస్తారని తెలిపారు. ఇందులో గిరిజన క్రీడల అభివృద్ధి అధికారి పార్థసారథి, రవి, శేఖర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

● కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మి మోసపోకండి : ఎంపీ నగేష్ ● ఝరిలోని శివాలయంలో ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ

తలమడుగు, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): గ్రామాల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని, అలాగే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నాయకుల మాటలు ఎవరూ నమ్మి మోసపోవద్దని ఆదిలాబాద్ ఎంపీ జి.నగేష్ అన్నారు. ఆదివారం తలమడుగు మండలంలోని ఝరి గ్రామంలోని అతి పురాతన శివాలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం మొక్కలు నాటి శివాలయం ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ త్వరలోనే స్థానిక సంస్థ ఎన్నికలు రాబోతున్నాయని, పార్టీ కార్యకర్తలు, నాయకులు సిద్ధంగా ఉండాలన్నారు. గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ఎలాంటి నిధులు కేటాయించ లేదన్నారు. కేవలం కేంద్రం నిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నారన్నారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో శివాలయానికి ప్రహరీ గోడ నిర్మిస్తామని హామీ ఇచ్చినందుకు గానూ.. ప్రస్తుతం గోడ నిర్మాణానికి 10 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా గ్రామాల అభివృద్ధి కోసం దశలవారీగా నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు పతంగి బ్రహ్మానందం, సీనియర్ నాయకులు కనపర్తి చంద్రకాంత్, మండల బిజెపి పార్టీ అధ్యక్షులు భువనగిరి స్వామి, గోడం భుజంగరావు, కాశీరాం, దాతాజీ కిరణ్, బోండ్ల వెంకటస్వామి, నారాయణరెడ్డి, రామారెడ్డి దాంజీ పటేల్, ఆలయ కమిటీ అధ్యక్షుడు నారాయణ రెడ్డి, నర్సింగ్ రావు, నక్క ధనుంజయ్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, అశోక్, రాంజీ ప్రణీత్ రెడ్డి, కటకం దత్తు, ఆశన్న, పురుషోత్తం, కొరండ్ల అశోక్, నాగన్న, హనుమంతు, గంగాధర్, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



శివాలయంలో ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎంపీ



వివేక్‌కు అభినందనలు తెలుపుతున్న డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి

వివేక్‌కు డీసీసీబీ చైర్మన్ అభినందనలు

తలమడుగు, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాకు మొదటిసారి రాష్ట్ర మంత్రి మండలిలో ఎమ్మెల్యే వివేక్ వెంకట్‌స్వామికి మంత్రివర్గంలో స్థానం కల్పించి, మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి ఆదివారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడ్డ ఆదిలాబాద్ జిల్లా అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి, నల్ల మల్లారెడ్డి, రావుల నారాయణ తదితరులు ఉన్నారు.

కంపు కొడుతున్న పారిశుధ్యం

● పల్లెలను పట్టించుకోని అధికారులు
● వర్షాకాలం నేపథ్యంలో పొంచి ఉన్న అంటు వ్యాధులు



వివరాలు 6వ పేజీలో...



కనిపించిన ఆరుద్ర పురుగులు

7లో

ఇచ్చోడ ప్రజలకు చెత్త కష్టాలు!

● అస్తవ్యస్తంగా తడిపొడి చెత్త సేకరణ పనులు
● తహసీల్దార్, ఎంపీడీవో కార్యలయాలకు వెళ్లాలంటే ముక్కు మూసుకోవాల్సిందే..
● అనారోగ్య సమస్యలు ఉత్పన్నమయ్యే ఆస్కారం



పల్లెల్లో కంపు కొడుతున్న పారిశుధ్యం

● అయినా.. పట్టించుకోని అధికారులు ● వర్షాకాలం నేపథ్యంలో పొంచి ఉన్న అంటు వ్యాధుల ముప్పు



దేవాపూర్ గ్రామంలో ఎక్కడికక్కడ నిలిచిపోయిన మురికి నీరు



● కొడద్ గ్రామంలో రోడ్డు పక్కనే పెంట కుప్పలు

తలమడుగు, జూన్ 8(ఆంధ్రజ్యోతి): వర్షా కాలం ప్రారంభం మైనందున గ్రామాల్లో ఎలాంటి వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేసినప్పటికీ కొంతమంది అధికారులు పట్టించుకోకపోవడంతో గ్రామాల్లో ఎక్కడి పారిశుధ్యం అక్కడే రాజ్యమేలుతోంది. దీంతో పలు అంటు వ్యాధులు ప్రబలే అవకాశ మున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టిం చుకోవడంలేదని సర్వత్ర విమర్శలు వ్యక్తమ వుతున్నాయి. గ్రామాల్లో లోపిం చిన పారిశుధ్యని ఎప్పటికప్పుడు పరిశుభ్రపరచాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికీ.. ఎవరూ వాటిని అమలుపరచడం లేదు. కేవలం నిధులు లేవని సాకులు చెబుతూ పారిశుధ్యంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. సంబంధిత గ్రామ పంచాయతీ సిబ్బంది పంచాయతీ అధికారులు స్థానికంగా ఉండాల్సి ఉన్నప్పటికీ.. సంబంధిత గ్రామాల్లో ఉండకుండా ప్రతీరోజు జిల్లా కేంద్రం నుంచి చుట్టం చూపుల వచ్చి వెళ్తున్నారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు రోడ్ల పైన చెత్తాచెదారం చేరి దుర్గంధమైన వాసనతో గ్రామీణ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. అంతేకాకుండా మండల స్థాయి అధికారులు సమావేశాలు నిర్వహిస్తున్నారు తప్ప పూర్తిస్థాయిలో గ్రామాల్లో పర్యటించడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అంతేకాకుండా గ్రామాల్లోని రోడ్ల పైన పెంట కుప్పలు ఉన్నప్పటికీ వాటిని ఎవరూ తొలగించడం లేదు. గ్రామాల్లో ప్రజాపాలన లేకపోవడంతో అధికారుల ఇష్టారాజ్యంగా వివరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇకనైనా ఉన్నత స్థాయి అధికారులు మండలంలో లోపించిన పారిశుధ్యం తొలగించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని మండల వాసులు కోరుతున్నారు.



నడ్డంగూడలో మిషన్ భగీరథ అధికారులు ఏర్పాటు చేసిన పంపుహౌజ్

గిరిజన గ్రామాలకు గోదావరి జలాలు

(5వ పేజీ తరువాయి...)

గోదావరి నుంచి నీరు అందించాలని భావించి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ మేరకు ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి కూడా పంపిం చారు. భైంసా మండలం మాటేగాం నుంచి 150 కి.మీ. మేర పైప్‌లైన్ వేయనున్నారు. అంతేకాకుండా నీటిని శుద్ధి చేసేందుకు సిరికొండ, ఇంద్ర వెల్లి మండలాల్లో ఓవర్ హెడ్ బ్యాలెన్స్ రిజర్వాయర్ (ఓహెచ్‌బీర్)లను నిర్మించాలని భావిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలకు ఆమోదం రాగానే పనులు చేపట్టి గిరిన గ్రామాల ప్రజలకు గోదావరి నీరు అందుబాటులోకి వచ్చే అవకాశాలు మెరుగు పడనున్నాయి.

ఘనంగా తాత-ఆయి విగ్రహాల ప్రతిష్ఠ

సోనాల, జూన్ 8(ఆంధ్రజ్యోతి): సోనాల పొలిమెర పోచమ్మ దేవాలయ పరిసరాల్లో తాత-ఆయి విగ్రహాలను సోనాల మండల శాలివాహన సం ఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నిర్వ హించారు. తాత-ఆయిలు ఊరికి కాపల కాస్తూ గ్రామస్థులకు రక్షణగా ఉ టారనేది తమ నమ్మకం అని పేర్కొన్నారు. అనంతరం విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నయ్య, రమేష్, పోతన్న, సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

'గూడెల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి'

ఉట్నూర్, జూన్ 8(ఆంధ్రజ్యోతి): ఆదివాసీ గూడాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జీ ఆత్రం సుగుణక్క అన్నారు. తమ గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించా లని కోరుతూ నార్నూర్ మండలం ధనుగూడ గ్రామస్థులు ఉట్నూర్ మం డల కేంద్రంలోని సుగుణక్క క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన ఆమె త్వరలోనే మంత్రి సీతక్క దృష్టికి తీసుకువెళ్లి చిత్తగూడ నుంచి ధనుగూడ వరకు రహదారి నిర్మాణంతో పాటు మధ్యలో ఉన్న వాగుపై వంతెన నిర్మా ణం, గ్రామంలో అంతర్గత రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి నిధుల మంజూరు కు కృషి చేస్తానని పేర్కొన్నారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున గ్రామస్థులందరు తగుజాగ్రత్తలు తీసుకో వా లని, నివాస పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.

హమాలీలకు లైసెన్స్‌ల అందజేత

నార్నూర్, జూన్ 8(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలో ప్రభుత్వ మార్కెట్ యార్డ్ గోదాం పరిధిలో పని చేస్తున్న హమాలీలకు ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ముకడే ఉత్తం కార్యదర్శి జె.శ్రీనివాస్ ఆదివారం ఉప కార్యాలయంలో వారికి లైసెన్స్‌లను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొదటసారిగా నార్నూర్ మండలం పేదవారికి ప్రభుత్వ పరంగా పనికి సంబంధించిన ధ్రువ పత్రాలు అందజేశారు. ఇతర సౌక ర్యాల గురించి కూడా ప్రభుత్వానికి లేఖ పంపినట్లు ఆయన పేర్కొన్నారు. వారి వెంట పాక్స్ సీఈవో గణేష్ ఆడె, హమాలీ యూనియన్ మండల అధ్యక్షుడు వాసు, గజేందర్, దడ్వై, తదితరులు ఉన్నారు.

గురుశిష్యుల మహా ఆత్మీయ సమ్మేళనం

● ఘనంగా ఉట్నూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 75వ వజ్రోత్సవ వేడుకలు ● పెద్దసంఖ్యలో హాజరైన పూర్వ విద్యార్థులు

ఉట్నూర్, జూన్ 8(ఆంధ్రజ్యోతి): విద్యార్థులందరూ ఒకచోట చేరి.. తమ గత స్మృతులను పంచుకోవడానికి, ఒకరినొకరు కలుసుకోవడానికి నిర్వహించే ఒక ప్రత్యేకమైన కార్యక్రమం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం. ఉట్నూ ర్ మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకు న్న గురుశిష్యుల మహా ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఉట్నూర్ మండలంలోని పెరిగూడెం సమీపంలో ఉన్న జేసీఎన్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. 1950 నుంచి 2025 వరకు ఉట్నూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పదవ తరగతి బ్యాచ్‌ల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అంగరంగ వైభవంగా జరిగింది. సీనియర్ ఉపా ధ్యాయులతో పాటు సీనియర్ విద్యార్థులు సైతం హాజరై అపూర్వ కలయిక ద్వారా ముచ్చట్లు పెట్టు కున్నారు. ఈ మహా ఆత్మీయ సమ్మేళనంలో 75 బ్యాచ్‌ల పూర్వ విద్యార్థులు ఒకే స్టేజ్‌పై గురువులతో కలుసుకోవడంతో రాష్ట్ర స్థాయిలో మొదటి సమ్మేళనం అన్నట్లుగా భావిస్తున్నారు. స్కూల్లో చదువుకున్న సందర్భాల ను గుర్తు చేసుకున్నారు. ఫంక్షన్‌లో బ్యాచ్‌ల వారీగా అందరూ కలుసుకోవడం వల్ల సందడి నెలకొంది. 75 సంవత్సరాలలో విద్యార్థులకు బోధించిన గురువులను బ్యాండు మేళాలతో స్వాగతం పలికారు. గురువు లను పూర్వ విద్యార్థులు ఘనంగా శాలువాలతో సత్కరించి నమ స్కరించారు. స్నేహం, ఆత్మీయత, జ్ఞాపకాలతో పూర్వ విద్యార్థులు, ఉపా ధ్యాయులు, సిబ్బంది ఒకరినొకరు కలుసుకున్నారు. తమ గత పాఠశాల రోజులను గుర్తు చేసుకుని ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్, ఎంపీ గోడం నగేష్ ముఖ్య అతిథులుగా హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు 75 సంవత్సరాల పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహణ కోసం కమిటీ సభ్యుల నిర్ణయం అమోఘమన్నారు. ఉపాధ్యాయులు సూచించిన మార్గంతోనే ప్రస్తుతం వివిధ రంగాల్లో, హోదాల్లో ఉన్నామన్నారు. సమాజాన్ని దశ, దిశ ను మార్చే విధంగా ఉపాధ్యాయుల కృషి ఎన్నటికి మరువలేనిదన్నారు. అన్ని బ్యాచ్‌లను కలిపి మహా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించాలని తపన తో పూర్వ విద్యార్థులతో ప్రారంభమై వాట్సాప్ ద్వారా ప్రచారం చేసి అం దరిని కలిపేలా తీసుకున్న నిర్ణయాన్ని అభినందించదగ్గ విషయ మన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం కమిటీ సభ్యులు ఉన్నారు. ఎంపీ నగేష్ మాట్లాడుతూ 75 సంవత్సరాల వజ్రోత్సవ గురు శిష్యుల మహా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం ఎంతో సంతోష కరమన్నారు. తాను రావడానికి ముఖ్యకారణం ఇదే పాఠశాలలలో చాత్రోపాధ్యాయుడిగా పని చేశానన గుర్తు చేశారు. ఇందులో పూర్వ ఉపాధ్యాయులు గాజుల లక్ష్మణ్, లచ్చిరెడ్డి, కొండయ్య, చంద్రయ్య, లక్ష్మణచారి, రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీని సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు, టీచర్లు





వజ్రోత్సవ వేడుకలకు హాజరైన పూర్వ విద్యార్థులు

బీజేపీ పథకాలపై ప్రచారం చేయాలి

● భీంపూర్ మండల అధ్యక్షుడు అంకం అశోక్

భీంపూర్, జూన్ 8(ఆంధ్రజ్యోతి): కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని భీంపూర్ మండల అధ్య క్షుడు అంకం అశోక్ అన్నారు. ఆయన మండల కేంద్రంలో ఆదివారం నాయకు లతో కలిసి దేశ ప్రధానమంత్రిగా నరేంద్రమోదీ 11 సంవత్సర పరిపాలనపై కార్యవర్గం సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పార్టీ ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని సూ చించారు. కేంద్ర ప్రభుత్వం బీజేపీ సర్కారు అమలు చేస్తున్న సంక్షేమ పథకా లు గురించి వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గుర్ల నారాయణ, కిసాన్ మోర్చా అధ్యక్షుడు స్వామి, గిరిజన మోర్చా అధ్యక్షుడు సోమేశ్వర్, మాజీ ఎంపీటీసీ రుద్ర గంగయ్య, మాజీ సర్పంచ్‌లు మేస్రం చిన్ను, సురేష్, రాంప్రసాద్, సంజీవ్, పండరి, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలతోనే తెలంగాణలో అభివృద్ధి జరుగుతోంది

● జైనథ్ మండల అధ్యక్షుడు లోక కరుణాకర్‌రెడ్డి

జైనథ్, జూన్ 8(ఆంధ్రజ్యోతి): దేశంలో అధికారంలో ఉన్న పీఎం నరేంద్ర మోదీ కేంద్ర ప్రభుత్వం పథకాలతోనే తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరుగు తోందని బీజేపీ పార్టీ జైనథ్ మండల అధ్యక్షుడు లోక కరుణాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం జైనథ్ ఉమ్మడి మండలంలోని నిరాల గ్రామంలోని త్రినేత్ర గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరై మాట్లాడారు. దీనిలో భాగంగా ప్రధాని నరేంద్రమోదీ ఉచిత రేషన్ బియ్యం పంపిణీ, అన్ని గ్రామాలలో శ్మశాన వాటికల నిర్మాణంతో పాటు రోడ్ల నిర్మాణం రైతు వేదికల నిర్మాణం వంటి పలు అభివృద్ధి సంక్షేమ పనులపై దృష్టి సారించారన్నారు. అంతేకాకుండా రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్యరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎల్టి అశోక్ రెడ్డి, ఆదిలాబాద్ అసెంబ్లీ కన్వీనర్ బోయర్ విజయ్, బీజేపీ బోరజ్ మండల పార్టీ అధ్యక్షుడు గాజుల సన్ని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్‌లతో పాటు ఆయా గ్రామాల బీజేపీ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ యంత్రాంగ వైఫల్యంతోనే అంతర్ని పాఠశాలలో దుర్ఘటన

• మోహన్‌రావ్ ప్రజాట్రస్టు చైర్మన్ బోస్లే మోహన్‌రావ్ పాటిల్



విద్యార్థిని పరామర్శిస్తున్న చైర్మన్ మోహన్‌రావ్ పాటిల్

భైంసా, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ యంత్రాంగ వైఫల్యం, నిర్లక్ష్య ధోరణి వల్లే కుబీర్ మండలంలోని అంతర్ని పాఠశాల పైకప్పు కూలిన దుర్ఘటన చోటుచేసుకుందని, అమాయకులైన చిన్నారులు ఆసు పత్రి పాలయ్యారని మోహన్‌రావ్ పాటిల్ ప్రజా ట్రస్టు చైర్మన్ బోస్లే మోహన్‌రావ్ పాటిల్ ఆరోపించారు. ఘటనలో తీవ్రంగా గాయపడి భైంసాఏరియాఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితవిద్యార్థి సాయి కుమార్‌ను ఆదివారం పరామర్శించారు. ప్రస్తుతం బాధితవిద్యార్థి ఆరో గ్య పరిస్థితి వివరాలను ఆసుపత్రి వైద్యాధికారులను అడిగి తెలుసుకు న్నారు. ట్రస్టు తరఫున బాధిత కుటుంబీకులకు ఆర్థిక సహాయంతో పాటు నెలరోజులకు సరిపడా నిత్యావసర సరుకులను అందచేశారు.ఈ సందర్భంగా ట్రస్టు చైర్మన్ బోస్లే మోహన్‌రావ్ పాటిల్ మాట్లాడుతూ బాధిత విద్యార్థి పూర్తిస్థాయిలో కోలుకునేవారు ట్రస్టు తరఫున అవసర మైన అన్నిరకాల సహాయ, సహకారాలు అందిస్తామని వెల్లడించారు. జిల్లా ఉన్నతాధికార యంత్రాంగం బాధిత విద్యార్థులకు ఎక్స్‌గ్రేషియా అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

జాతిజాగృతానికి అంకితభావంతో పాటుపడాలి

• యువవాహిని తెలంగాణ రాష్ట్ర సహప్రముఖ్ మహేష్

భైంసా, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): మతతత్వ శక్తుల దుశ్చర్యల నుంచి జాతిని జాగృత పరచేందుకు, చైతన్యం నింపేందుకు గాను హిందూవా హిని, యువ వాహిని శ్రేణులు బాధ్యతాయుతమైన విధానాల ద్వారా అంకితభావంతోపాటు పడాలని తెలంగాణ రాష్ట్ర సహప్రముఖ్ చింత పండు మహేష్ పిలుపునిచ్చారు. ఆదివారం భైంసా హిందూవాహిని ఆధ్వర్యంలో స్థానిక శివాజీ చౌక్‌లో నిర్వహించిన హిందూ సామ్రాజ్య ది నోత్సవం, ఛత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేకం ధ్వజ అవిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు. ప్రపంచంలో తొలి హైందవ సిం హాసనాదీసుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు. శివాజీ మహారాజ్ రాజ్యభిషేకం ద్వారా హిందూ స్వాభిమానం మేల్కొందన్నా రు. కాశ్మీర్‌లో పహల్గాంలో హిందువులే లక్ష్యంగా ముష్కరులు ఊచకో తకు తెగపడ్డారని తెలిపారు. ఇందులో హిందూవాహిని మహిష (భైం సా) అధ్యక్షుడు బాజనొల్ల వినాయక్, ఉపాధ్యక్షులు ఆకుల చరణ్, రాష్ట్ర సహప్రచార ప్రముఖ్ శ్రీకాంత్‌తోపాటు పట్టణ పరిధిలోని ఆయా వార్డుల హిందూవాహిని, యువవాహిని శ్రేణులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సహప్రముఖ్ చింతపండు మహేష్



కోనేరు మధ్యలో అమ్మవారికి గోదావరి జలాలతో అభిషేకం నిర్వహిస్తున్న వేద పండితులు



గజ్జలమ్మ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

ముగిసిన కోనేరు ప్రతిష్ఠాపన మహోత్సవం

● కుంటాల గజ్జలమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తజనం ● పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రామారావు పటేల్

కుంటాల, జూన్8 (ఆంధ్రజ్యోతి): కుంటాల మండల ప్రజల ఇలవెల్పు గజ్జలమ్మ ఆలయ్మ ప్రాంగణంలో గజ్జలమ్మ పుష్కరిణి కోనేరు ప్రతి ష్ఠాపన మహోత్సవం ఆదివారంతో ముగిసింది. గ్రామానికి చెందిన అల్లాల శ్రీనివాస్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి వేద పం డితులు గురుమంచి చంద్రశేఖర శర్మతో పాటు మరికొంత మంది వేదపండితులు పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలతో చేపట్టారు. ఆది వారం ఉదయం మహా గణపతి పూజ, కర్మణ పుణ్యాహవచనంతోపాటు రత్నన్యాసము, దాతు న్యాసము, బీజన్యాసము, యంత్ర ప్రతిష్ఠ, శిఖర ప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ఠ బలిహరణము, శాంతి పౌష్టిక హోమములు, జయాదిహవనము, బలి హరణ శ్రీ గజ్జలమ్మవారికి స్వాగతం మహా పూ ర్ణాహుతి కుంబాభిషేకం, అమ్మవారికి పుష్కరిణి స్నానం ఆశీర్వనం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కోనేరు మధ్యలో ఏర్పాటు చేసిన శిఖరంపై అమ్మవారికి గోదావరి జలాలలో అభిషేకం నిర్వహించారు. అనంతరం పల్లకిలో శోభాయాత్రగా గ్రామం ప్ర ధాన వీధులగుండా గజ్జలమ్మ ఆలయానికి విగ్ర హాన్ని తరలించారు. ఆదివారం కావడంతో గజ్జ లమ్మ ఆలయానికి భక్త జనం పోటెత్తింది. మండలం నలుమూలల నుండే పక్క మండలా ల నుంచి భక్తులు అధికసంఖ్యలో వచ్చి గజ్జల మ్మకు నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చు కున్నారు. ఆలయకమిటీ ఆధ్వర్యంలో ఆలయాని కి వచ్చిన భక్తులకు తగిన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కోనేరు నిర్మాణ దాత ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

కోనేరు నిర్మాణం చేపట్టడం అభినందనీయం

కుంటాల గజ్జలమ్మ ఆలయ ప్రాంగణంలో కోనేరునిర్మాణానికి ముందుకు వచ్చి తమవంతు గా నిర్మాణం చేపట్టడం అభినందనీయమని ముథోల్ ఎమ్మెల్యే రామరావు పటేల్ అన్నారు. కుంటాల గజ్జలమ్మ ఆలయ ప్రాంగణంలో నూ తనంగా ఏర్పాటు చేసిన కోనేరు ప్రారంభోత్సవ పూజలో ఆదివారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గజ్జలమ్మ ఆలయంలో ప్రత్యేక పూ జలు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లా డుతూ గజ్జలమ్మ అనుగ్రహంతో దాతకు ఎల్లవే ళలా ఆయురారోగ్యాలు చేకూరాలని పేర్కొన్నా రు. ఇలాంటి సామాజిక కార్యక్రమాలు చేపట్టడ ం అభినందనీయమన్నారు. తన తాత ముత్తాత ల నాటి సంప్రదాయాల మేరకు కోనేరు నిర్మాణ ం పూర్తిచేసి ఆలయకమిటీకి అప్పజెప్పినందుకు శ్రీనివాస్‌ను ఆయన అభినందించారు. భవిష్య త్తులో ఆయన ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నారు.

ఆరోగ్యశ్రీ కింద ఇద్దరు వ్యక్తులకు శస్త్రచికిత్స



ఆపరేషన్ తర్వాత రోగితో మాట్లాడుతున్న డాక్టర్

నిర్మల్‌రూరల్, జూన్8 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్యశ్రీ పథకం కింద ఇద్దరు వ్య క్తులకు ఉచితంగా ఆప రేషన్‌లు చేసినట్లు స్వప్న హాస్పిటల్ వైద్యు లు తెలిపారు. సారంగా పూర్ మండలంలోని గోపాల్‌పేట్ గ్రామానికి చెందిన మనీ అనుకోకు ండా ఇంట్లో పడి వెన్ను పూస దెబ్బ తినడంతో నడవలేని దుస్థితి ఏర్పడి ంది. అదేవిధంగా బోథ్ మండలంలోని కంటేగాం గ్రామానికి చెందిన ఉత్తమ్ వెన్నుపూస దెబ్బ తిన్నది. దీంతో ఈ ఇద్దరికీ వెన్నుపూసకు సంబంధించిన శస్త్ర చికిత్సను నరాల వైద్య నిపుణుడు సచిన్, శస్త్ర చికిత్స నిపుణుడు నాళం శశికాంత్ ఆధ్వర్యంలో ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేశారు. రోగుల ఇద్దరి జీవితంలో ప్రభుత్వం మళ్లీ సంతోషం నింపిందని వారి బంధువులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లా డుతూ అర్హత ఉంటే తక్కువ ఖర్చులో ప్రభుత్వం అందించే ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగానే శస్త్రచికిత్సలను చేస్తున్నట్లు వెల్లడించారు.

అడెల్లి పోచమ్మకు ప్రత్యేక పూజలు

సారంగాపూర్, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అడెల్లి పోచమ్మ దేవాలయంలో ఆదివారం భక్తులు పోచమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. తల్లీ దీవించు అంటూ మొక్కులను మొక్కారు. ఈ ఆలయానికి ఉమ్మడి ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్, కరీంనగర్, జిల్లాల నుండే కాకుండా మహారాష్ట్ర నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారికి పెరుగనాన్ని నైవేద్యంగా సమర్పించారు. ఆలయా నికి మొక్కులను తీర్చుకోవడానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందు లూ ఎదుర్కొకుండా ఉండడానికి ఆలయ ఇన్‌చార్జి ఈవో రమేష్ అన్ని ఏర్పాట్లను చేశారు. ఎండతీవ్రత ఎక్కువగా ఉండడంతో భక్తులు ఇబ్బందులు పడ్డారు. అలాగే ఆలయంవద్ద తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకున్నారు. నిర్మల్-భైంసా డిపోల నుంచి అధిక సంఖ్యలో బస్సు సౌకర్యాలను కల్పించారు.



ఆలయం వద్ద భక్తుల రద్దీ

మున్సిపల్ పీఠం కైవసమే లక్ష్యంగా ముందుకు సాగాలి

• భైంసా టౌన్ బీజేపీ కార్యవర్గ ప్రతినిధులతో ఎమ్మెల్యే



కార్యవర్గ ప్రతినిధులతో ముథోల్ ఎమ్మెల్యే రామరావ్ పాటిల్

భైంసా, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): ప్రణాళికా బద్ధమైన విధానాల ద్వారా రాబోయే ఎన్నికల్లో మున్సిపల్ పీఠం కైవసమే లక్ష్యంగా బీజేపీ భైంసా పట్టణ కార్యవర్గ ప్రతినిధులు ముందుకు సాగాలని ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పాటిల్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక ఎస్ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో బీజేపీ భైంసాటౌన్ అధ్యక్షుడు రావుల రాము నేతృ త్వంలో నూతన కార్యవర్గ ప్రతినిధులో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాటిల్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల కోసంపార్టీ శ్రేణులన్నీ కంకణబద్ధులు కావాలన్నారు. ప్రధాని మోదీ సార థ్యంలో జరిగిన విశేష ప్రగతి, చేపట్టిన సంస్కరణలు, సాధించిన విజ యాలు, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్లి వివరించాల న్నారు. ఇదే క్రమంలో అధికార కాంగ్రెస్ వైఫల్యాలను సైతం ప్రజలకు వివరించాలన్నారు. పట్టణ పరిధిలో అపరిష్కృతంగానున్న సమస్యలను పరిష్కరించేందుకు, అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టేందుకు బాధ్య తాయుతంగా కృషి చేస్తానని వెల్లడించారు. ఇందులో భాగంగా నూతన కార్యవర్గ ప్రతినిధులందరికి ఎమ్మెల్యే పాటిల్ సన్మానించి జ్ఞాపికలు అం దచేశారు. సమావేశంలో బీజేపీ జిల్లాకార్యవర్గ సభ్యుడు ఎనుపోతుల మల్లేశ్వర్, ప్రతినిధులు రావుల పోశెట్టి, సాహెబ్‌రావ్, తదితరులున్నారు.

పురుగుల మందు తాగి యువతి ఆత్మహత్య

నిర్మల్‌రూరల్, జూన్8 (ఆంధ్రజ్యోతి): వరుసకు బావ అయిన శ్రీనివా స్ తనను పెళ్లి చేసుకుంటాడో లేదోననే అనుమానంతో తీవ్ర మనస్థాపానికి గురైన భవాని (17) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుందని ఎస్సై లింబాద్రి తెలిపారు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివ రాల ప్రకారం.. డ్యాంగాపూర్ గ్రామంలో ఆరేళ్ల క్రితం ఒంగోలు నుంచి గురునాథం శ్రీను అతని భార్య రత్తమ్మ వలస వచ్చి మేస్త్రి పని చేసుకుని బతుకున్నారు. అతని చెల్లెలు రాధా ఒంగోలులో ఉంటుంది. ఆమెకు నలు గురు ఆడపిల్లలు ఉండగా.. రెండో కూతురు భవానిని శ్రీను గత మూడేళ్ల క్రితం తన వద్దకు తీసుకొచ్చాడు. నాలుగేళ్ల తర్వాత తన కొడుకు శ్రీనివాస్, భవానీల వివాహం చేయాలని భావించాడు. అయితే శ్రీనివాస్ వేరే అమ్మాయితో ఫోన్‌లో మాట్లాడుతున్నాడని, తానంటే ఇష్టం లేదని భావించిన భవాని తీవ్ర మనస్థాపానికి గురైంది. శనివారం రాత్రి 10గంట లకు పూల మొక్కలకు కొట్టే పురుగుల మందు తాగింది. కుటుంబీకులు ఆమెను ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ భవాని చికిత్స పొం దుతూ ఆదివారం మృతిచెందింది. మేనమామ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



మృతురాలి వివరాలు సేకరిస్తున్న పోలీసులు

కార్యాలయాలకు వెళ్లాలంటే ముక్కు మూసుకోవాల్సిందే!



ఇచ్చోడ ఎంపీడీవో కార్యాలయ ప్రహరీ పక్కనే పడేసిన ప్లాస్టిక్ కవర్లు, దుస్తులు, సిరంజీలు తదితర వ్యర్థాలు



తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లే ప్రధాన రహదారిపై చెల్లాచెదురుగా పడేసిన చెత్త

● ఇచ్చోడ ప్రజలకు చెత్త కష్టాలు

● అస్తవ్యస్తంగా తడి,పొడి చెత్త సేకరణ

ఇచ్చోడ, జూన్, 8 (ఆంధ్రజ్యోతి) : పేరుకే మేజర్ గ్రామ పంచాయతీ.. చుట్టూ ఉన్న మండలాలకు, గ్రామాలకు కేంద్ర బిందువు ఇచ్చోడ, అందరి అవసరాలను తీర్చే మార్కెట్ సౌలభ్యం అనే పేరు ఉన్న ఇచ్చోడ మండల కేంద్ర ప్రజలకు దుర్గంధం తిప్పలు తప్పట్లే.. పక్కపక్కనే ఉన్న మండలా ఫీసులకు (తహసీల్దార్ కార్యాలయం, మండల ప్రజాపరిషత్తు కార్యాలయాలకు) వెళ్లాలంటే ముక్కు మూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి. ఇప్పటికే వానాకాలం ప్రవేశిస్తుండడంతో దుర్గంధం ముక్కుపుటలను చిల్చేస్తుంది. పక్కనే చెత్తసేకరణ చేపట్టే చెత్తబండి ఉన్నప్పటికీ కింద ఉన్న చెత్తను ఎత్తలేకపోవడం పంచాయతీ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం. కార్యాలయాలకు వెళ్లే ప్రధాన రహదారిపై పెద్దఎత్తున చెత్తవ్యర్థాలు పడి ఉన్న అధికారులు పట్టించుకోకపోగా వ్యర్థాలను తొలగించే చర్యలు చేపట్టడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

మొక్కుబడిగా చెత్త సేకరణ..

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచటంతో పాటు చెత్తతో సేంద్రియ ఎరువు తయారుచేసి పంచాయితీలకు సంపద సృష్టిచాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం డంపింగ్ యార్డులను నిర్మించింది. ఇచ్చోడ మండల కేంద్రంలో మాత్రం లక్ష్యం పూర్తిస్థాయిలో నేరవేరకపోగా జనాలకు చెత్త కష్టాలు పెరుగుతున్నాయి. ఇచ్చోడ మేజర్ గ్రామపంచాయితీ పరిధిలోని పలు కాలనీల్లో తడి పొడి చెత్త సేకరణ జరగడం లేదు. ఫలితంగా కాలనీలు, రోడ్లు అపరిశుభ్రంగా మారుతున్నాయి.

వ్యాధుల కాలం అప్రమత్తత అవసరం

తరుణ వ్యాధులు ప్రబలే సమయం అసన్నమైంది. వర్షాకాలంలో అనారోగ్య సమస్యలు ఉత్పన్నమయ్యే ప్రమాదం పొంచి ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో ముందస్తుగానే గ్రామపంచాయితీలు, వైద్యఆరోగ్య శాఖ అధికారలు అప్రమత్తం కావాల్సి ఉంది. సర్పంచుల పాలన ముగిసిన తర్వాత నుంచి కాలనీల్లో పారిశుధ్య పనులు పూర్తిగా పడకేశాయి. ఇన్‌ఛార్జిల పాలనలో అధికారులు, సిబ్బంది పనితీం గాడి తప్పుతోంది. గ్రామాలు, కాలనీలను పరిశీలించి సమస్యలను పరిశీలించే పరిస్థితులు లేకుండా పోతున్నాయి. డ్రైనేజీల్లో పూడిక పేరుకుపోతున్నా పట్టించుకోవడంలేదు. ఇళ్ల మధ్యలో పిచ్చి మొక్కలు పెరిగి చిట్టడవిని తలపిస్తున్నాయి. అడపదడపా కురిసిన వర్షాలకు దోమలు వృద్ధి చెందతన్నాయి. కాలనీల్లో చెత్తాచెదారాన్ని తొలగించడంలో పారిశుద్ధ్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. పంచాయితీ అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కనుమరుగవుతుది. పలు ప్రాంతాల్లోని డ్రైనేజీల్లో మురుగు నిలిచి దుర్వాసన వెదజల్లుతోంది. అందులోనే ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలు పేరుకుపోయి మురుగు ప్రవాహానికి అడ్డుపడుతున్నాయి. వర్షాలు విస్తరంగా కురవక ముందే ఇలాంటి పరిస్థితులను చక్కదిద్దకపోతే విషజ్వరాలు ప్రబలే ప్రమాదం లేకపోలేదు.

భైంసా డివిజన్‌లో పెరగనున్న సోయా సాగు

● పత్తికి ప్రత్యామ్నాయంగా

సోయా సాగుకు మక్కువ చూపుతున్న రైతులు



భైంసా, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుత వానకాలపు పంటలలో భైంసా రెవెన్యూ డివిజన్ పరిధిలో సోయా సాగు వైపు అధిక శాతం రైతులు దృష్టి సారించారు. ఇది వరకు పత్తి పంట సాగుపై మక్కువ చూపిన ఇక్కడి ప్రాంత రైతాంగం ఇప్పుడు సోయా సాగుకు మక్కువ చూపుతున్నారు. రెండేళ్లుగా పత్తి పంటను వివిధ రకాల తెగుళ్ల అశించడంతో దిగుబడులు పూర్తి స్థాయిలో తగ్గిపోయి అన్నదాతలు కష్ట, నష్టాలపాలయ్యారు. ఇందులో భాగంగానే ఇక్కడి ప్రాంత రైతాంగం ప్రత్యామ్నాయ పంటలలో భాగంగా సోయా పంట సాగుకు అసక్తి కనబరుస్తున్నారు. ఈ క్రమంలో గత వాన కాలపు పంటల సాగుతో పోల్చి చూస్తే ప్రస్తుత సీజన్‌లో సోయా సాగు విస్తీర్ణం 10 నుంచి 15 వేల ఎకరాల వరకు పెరిగే అవకాశముందని వ్యవసాయ శాఖాధికారులు అంచనా వేస్తున్నారు.

●డివిజన్ పరిధిలో 1.1 లక్షల ఎకరాల సాగు విస్తీర్ణం

ఇక్కడి ప్రాంతంలోని రైతాంగం వానకాలపు సీజన్‌లో 1.1 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలను సాగు చేస్తున్నారు. గత వానకాలపు సీజన్‌లో డివిజన్ పరిధిలోని రైతాంగం 55 వేల ఎకరాల్లో పత్తి పంటను, 38 వేల ఎకరాల్లో సోయా పంటను, మిగతా ఎకరాల్లో వివిధ రకాల పంటలను సాగు చేశారు. అయితే గత సీజన్‌లో పత్తిని వివిధ రకాల తెగుళ్ల ఆశించి దిగుబడులు తగ్గిపోయాయి. ధరలు సైతం ఆశించిన మేర లభ్యమవ్వకపోవడం మూలంగా అన్నదాతలు కష్టనష్టాల పాలయ్యారు. దీనికి తోడు గత సీజన్‌లో సోయా దిగుబడులు ఆశాజనకంగా ఉండటంతో పాటు ధరలు మెరుగ్గా లభ్యమయ్యాయి. అంతేకాకుండా పత్తితో పోల్చి చూస్తే సోయా సాగు వ్యయం సైతం తక్కువగా ఉంది. ఈ కారణంగా ఇక్కడి ప్రాంత రైతాంగం ప్రస్తుత సీజన్‌లో పత్తికి బదులుగా సోయా సాగుపై మక్కువ చూపుతున్నారు. . ఈ క్రమంలో పత్తి సాగు విస్తీర్ణం సుమారు 20 వేల ఎకరాల్లో తగ్గనుందని వ్యవసాయాధికారులు భావిస్తున్నారు. తగ్గిన పత్తి సాగు విస్తీర్ణంలో అధిక శాతం సోయా, కొద్దిమేర ఇతర పంటలను సాగు చేయనున్నట్లుగా అంచనాకు వచ్చారు.



సోయా విత్తనాల బస్తాలు



అమ్మవారి సన్నిధిలో అక్షరశ్రీకార పూజలు జరిపిస్తున్న భక్తులు

బాసరకు పోటెత్తిన భక్తులు

● భారీగా అక్షరాభ్యాస పూజలు

బాసర, జూన్ 8 (ఆంధ్రజ్యోతి) : బాసర సరస్వతీ అమ్మవారి ఆలయం ఆదివారం భక్తులతో పోటెత్తింది వేసవి సెలవులు ముగింపు వేల సరస్వతీ అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చారు. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. అక్షరాభ్యాస పూజలు భారీగా నమోదయ్యాయి. 1390 మంది చిన్నారులు అమ్మవారి సన్నిధిలో అక్షరాభ్యాస పూజలు జరిపించుకున్నారు. పూజల కోసం భక్తులు క్యూ లైన్లలో 3-5గంటలు వేచి చూడాల్సి ప్రతిని దృష్టిలో ఉంచుకొని విరామం లేకుండా అక్షరాభ్యాస పూజలను కొనసాగేలా అధికారులు ఏర్పాటు చేశారు. గత నెల రోజుల నుండి భక్తుల రద్దీ కొనసాగుతోంది. ఈ నెల చివరి వరకు భక్తుల రద్ది అదికంగా ఉంటుందని ఆలయ అధికారులు పేర్కొన్నారు.



భక్తులతో కిక్కిరిసిన క్యూలైన్‌లు

చిన్నారుల కప్ప తల్లి ఆటలు



గిరిజన గ్రామమైన గిరిగావ్‌లో కప్ప తల్లి ఆడుతున్న చిన్నారులు

తాంసి, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): వర్షాలు కురియాలి వాన దేవుడా.. పంటలు బాగా పండాలి వాన దేవుడా.. అంటూ పాటలు పాడుతూ గిరిజన గ్రామాల్లో ఆదివారం కప్పతల్లి ఆట ఆడారు. గిరిజనుల సాంప్రదాయం ప్రకారం మృగశిర కార్తె ఆరంభం రోజు ఈ కప్పతల్లి ఆటను ఆడడం వారి సాంప్రదాయం. ఇందులో భాగంగా మండలంలోని ఆయా గ్రామాలలో ఉన్న గిరిజన గ్రామాల్లో చిన్నారులు రోకలి దుడ్డుకు తెల్లటి గుడ్డ లో కపను కట్టి దానిపై నీళ్ల పోస్తూ నృత్యాలు చేస్తూ పాటలు పాడుతూ ఈ ఆటను ఆడారు. గిరిగావ్ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఈ కప్పతల్లి ఆటను ప్రదర్శించారు. ఇంటికి వెళ్లిన చిన్నారులకు గిరిజన రైతులు స్నానాలు పోసి కప్పతల్లికి పూజలు చేసి నైవేద్యం సమర్పించి నగదును చెల్లించుకున్నారు. మొత్తం మీద కప్పతల్లి ఆట మండలంలో ముమ్మరంగా కొనసాగుతుంది.

కనిపించిన ఆరుద్ర పురుగులు



పంట పొలంలో ఆరుద్ర పురుగులు

తాంసి, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): తొలకరి చిరుజల్లుకే పంట పొలాల్లో ఆరుద్ర పురుగులు దర్శనమిస్తున్నాయి. దీంతో రైతుల్లో ఎనలేని ఆనందం వ్యక్తం అవుతుంది. ఈ ఆరుద్ర పురుగులు కనిపిస్తే ఇక తమకు సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని రైతుల నమ్మకం. ఆదివారం మృగశిర కార్తె కావడంతో ఈ ఆరుద్ర పురుగులు చూసిన రైతులు సంబరపడిపోతున్నారు. తాంసి మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం ఉదయం చిరుజల్లు కురిసింది. పంట పొలాల్లోకి వెళ్లిన రైతులకు ఇవి దర్శనమిచ్చాయి. వీటిని చూసిన రైతులు ఇక తమ పం ట పండినట్లేనని సంబరపడుతున్నారు.

ఉచితంగా ఆయుర్వేద గుళికల పంపిణీ



చిన్న పిల్లలకు ఆయుర్వేదిక్ మందును వేస్తున్న దృశ్యం



బారులు తీరిన ప్రజలు



మహిళలకు గుళికలను వేస్తున్న డా.యువరాజ్ వైద్య

ఆదిలాబాద్‌అర్బన్, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): మృగశిర కార్తెను పురస్కరించుకుని ఉబ్బసం వ్యాధి నియంత్రణ, రోగ నిరోధక శక్తిని పెంచేందుకు గాను డాక్టర్ యువరాజ్ వైద్య ఆయుర్వేద గుళికలు అందిచా రు. ప్రతీ సంవత్సరం మృగశిర కార్తె రోజున గుళికలు అందిస్తున్నారు. ఆదివారం మృగశిర సందర్భంగా సీసీఐ క్రాస్‌రోడ్‌లో గల వైద్య అయు ర్వేదిక్ రీసెర్చ్ సెంటర్‌లో గుళికలను పంపిణీ చేశారు. చిన్న పిల్లలకు నోట్లో డ్రాప్స్ రూపంలో పెద్ద వారికి గుళికలను అందజేశారు. ఉబ్బసం, శ్వాసకోశ వ్యాధిని నిర్మూలిం చేందుకు తన వంతుగా ప్రతియేటా మృగశిర రోజున మందులను పంపిణీ చేస్తు న్నట్లు డాక్టర్ యువరాజ్ వైద్య తెలిపారు. ఉబ్బసం, ఆయాసం, అస్తమా వ్యాధులతో బాధ పడుతున్న వారికి వ్యాధి నుంచి విముక్తులను చేసే లక్ష్యంతో 27 ఏళ్లుగా మృగశిర కార్తె రోజున ఆయుర్వేద గుళికలను ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ మందును ఆదిలాబాద్ ప్రజలే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా వచ్చి తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

కీటక పురుగులతో

ఆయిల్ పామ్‌కు ఎంతో మేలు

• తోటలలో ఎలడోబియాస్ కామెరూనికాస్ కీటకాల విడుదల • ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి తీసుకొస్తున్న హార్టికల్చర్ అధికారులు • అధిక దిగుబడులు వస్తాయని చెబుతున్న అన్నదాతలు

ఆదిలాబాద్, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): ఆయిల్ పామ్ సాగులో అధిక దిగుబడులను సాధించేందుకు హార్టికల్చర్ అధికారులు కొత్త విధానానికి శ్రీకారం చుట్టారు. కాత దశలో ఉన్న ఆయిల్ ఫామ్ చెట్ల పై కీటక పురుగులను వదిలితే అధిక దిగుబడులు వస్తాయని అధికారులు పేర్కొంటున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో సుమారుగా 1000 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగవుతోంది. దీంతో అధిక దిగుబడులను సాధించేందుకు అధికారులు గతకొద్ది రోజులుగా ఆయిల్ పామ్ తోటలలో పరాగ సంపర్కం కోసం ఎలడోబియాస్ కామెరూనికాస్ అనే కీటక పురుగును విడుదల చేస్తున్నారు. ఈ పురుగులు జిల్లాలోని ఆయిల్ పామ్ తోటలపై వాలి ఫలదీకరణ జరుపుటకు తోడ్పడుతాయని చెబుతున్నారు. ఈ కీటకాలు వారం రోజులలోపు వాటి సంతతిని వృది చేసుకుని ఆయిల్ పామ్ తోటల చుట్టుపక్కల దాదాపు అన్ని తోటలకు వ్యాప్తి చెందుతాయి. ఈ రకమైన కీటక పురుగులను జిల్లా హార్టికల్చర్ అధికారులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వెస్ట్‌గోదావరి జిల్లా పెద్దవేలి నేషనల్ ఆయిల్ ఫామ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ నుంచి జిల్లాకు తీసుకొచ్చి రైతులకు అందజేస్తున్నారు. దీంతో అధిక దిగుబడులు వస్తున్నాయని అన్నదాతలు పేర్కొంటున్నారు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

కీటక పురుగులను వదిలే ముందు రైతులు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా తోట వయస్సు 28 నుంచి 30 నెలలు ఉండాలి. అలాగే తోటలో అబ్లేషన్ చేసి ఆడ పుగుత్తులు, ఫంగస్ (బూజు) సోకిన మగ పుగుత్తులు లేకుండా కేవలం కొత్తగా వచ్చే మగ పుగుత్తులు మాత్రమే ఉండేలా చూసుకోవాలి. తోటలో ఎలాంటి కలుపు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. తరుచు ఆయిల్ ఫామ్ తోటను సందర్శిస్తూ పరిశీలిస్తూ ఉండాలి.



కీటక పురుగులను చూపుతున్న జిల్లా హార్టికల్చర్ అధికారి



రైతులతో కలిసి ఆయిల్ పామ్ తోటలను పరిశీలిస్తున్న అధికారులు

కీటక పురుగును వదిలిన తర్వాత

ఆయిల్ పామ్ తోటలో కీటక పురుగును వదిలిన తర్వాత రైతులు కొన్ని రకాల జాగ్రత్తలు చేపట్టాల్సి ఉంటుంది. కీటక పురుగును ఆయిల్ పామ్ చెట్లపై వదిలిన తర్వాత ఎలా రసాయన పురుగు మందులను వాడరాదు. ప్రతీరోజు మొక్కకు నీటిని అందించాలి. మొక్క దగ్గర ఎప్పుడు తేమ ఉండే విధంగా జాగ్రత్త పడాలి. మొక్క పాదులో మాల్చింగ్ చేయాలి. ఇలా చేయడం వలన మొక్కదగ్గర తేమ శాతం ఎక్కువగా ఉంటుంది. కీటక పురుగుల వృద్ధి పై దృష్టిని సారిస్తూ ఉండాలి.



ఆయిల్ పామ్ తోటల సాగును పరిశీలిస్తున్న కలెక్టర్ రాజార్షిషా



బీరవెల్లిలో చేప మందు పంపిణీ

సారంగాపూర్, జూన్ 8 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని బీరవెల్లిలో మృగశిర కార్తెను పురష్కరించుకొని ఆదివారం సంగం కృష్ణ లింగం సోదరులు చేప మందును పంపిణీచేశారు. ప్రతీ ఏడాది ఈ ఆయుర్వేద ఔషధాన్ని చేప పిల్లలతో కలిపి తయారుచేసిన చేప మందును పంపిణీ చేస్తారు. దగ్గు దమ్ము ఉబ్బసం, వంటి వ్యాధులు ఉన్న వ్యాధిగ్రస్తులు ఈ మందును తినడానికి అధిక సంఖ్యలో హాజరయ్యారు. పంపిణీలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుకుండా ఎస్సై శ్రీకాంత్, కృష్ణ గట్టి బందోబస్తును నిర్వహించారు.

రాజకీయ వేడి

- వివాదాస్పదంగా చెక్ డ్యామ్ పేల్చివేత వ్యవహారం
- పేల్చివేతపై భగ్గుమన్న మాజీ మంత్రి ఐకే రెడ్డి
- చెక్ డ్యామ్ పేల్చివేతతో రైతులకు నష్టం జరుగుతుందంటూ ధ్వజం
- ఎమ్మెల్యే నిర్ణయంపై మండిపాటు



స్వర్ణ వాగుపై నిర్మించిన చెక్‌డ్యామ్‌ను ధ్వంసం చేస్తున్న దృశ్యం (ఫైల్)



సాకెర గ్రామ సమీపంలో ఉన్న చెక్ డ్యామ్‌ను పరిశీలిస్తున్న మాజీ మంత్రి అల్లోల (ఫైల్)



పేల్చివేతకు అనుమతులు ఉన్నాయి

- అనిల్, ఇన్‌చార్జి ఈఈ, ఇరిగేషన్, నిర్మల్ జిల్లా

సాకెర చెక్ డ్యామ్‌ను ప్రభుత్వ అనుమతితోనే పేల్చివేశాం. మూడేళ్ల క్రితమే చెక్ డ్యామ్ ఎత్తును తొలగించాలని అధికారులు నిర్ణయించారు. అయితే చెక్‌డ్యామ్ పగలకపోవడంతో గత్యంతరం లేక డైనమేట్లతో పేల్చివేశాం. కేవలం ఒక మీటర్ ఎత్తు మాత్రమే తొలగించాం. చెక్‌డ్యామ్‌ను పూర్తిగా తొలగించామనడం అవాస్తవం. ఎత్తు తొలగించినప్పటికీ నీరు నిల్వ ఉంటుంది. ఎలాంటి ఇబ్బందులు తలెత్తవు. ప్రభుత్వ అనుమతితోనే పనులు చేశాం.

నిర్మల్, జూన్8 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్‌కు చెందిన మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డిల మధ్య ఓ చెక్‌డ్యామ్ పేల్చివేత వ్యవహారం రాజకీయ వేడి రేపుతోంది. జిల్లాలోని స్వర్ణ వాగు నుంచి గోదావరి నది వరకు ఈ నది ప్రవాహం మధ్య 10 చెక్‌డ్యామ్‌లను నిర్మించారు. ప్రతి ఏటా వర్షాకాలంలో లక్షల క్యూసెక్కుల వరద స్వర్ణ ప్రాజెక్టు నుంచి ఈ వాగు ద్వారా గోదావరిలోకి వృథాగా ప్రవహిస్తోంది. ఈ వాగు పరివాహకంలో ఉన్నా చాలా గ్రామాల రైతులకు అప్పట్లో సాగు నీరు పూర్తిస్థాయిలో అందేది కాదు. అలాగే భూగర్భ జలాల శాతం కూడా గణనీయంగా పడిపోతుండేది పశువులకు సైతం తాగునీటి కష్టాలు ఎదురయ్యేవి ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో ఈ వాగుపై చెక్‌డ్యామ్‌లు ఎక్కడికక్కడ నిర్మించి ప్రవాహ నీటిని నిల్వ చేయాలని తలపెట్టారు. దీనికోసం ఇరిగేషన్ శాఖ మొత్తం 10 చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి రూపకల్పన చేసింది. ఇందులో భాగంగానే కొన్ని మొదట్లోనే నిర్మించగా 2016లో దాదాపు 5 చెక్‌డ్యామ్‌లను కొత్తగా నిర్మించారు. సోన్ మండలం సాకెర గ్రామం వద్ద కూడా దాదాపు రూ.4కోట్లు ఖర్చు చేసి స్వర్ణ వాగు ప్రవాహనంపై ఈ చెక్ డ్యామ్‌ను 3మీటర్ల ఎత్తుతో నిర్మించారు. దీంతో ఈ ప్రాం తంలోని భూగర్భజలాలు పెరిగిపోవడమే కాకుండా పంట లకు పుష్కలంగా సాగునీరు అందుతోంది. దీంతోపాటు పశువులకు సైతం దాహార్తి తీరుతోంది. అయితే ఈ చెక్ డ్యామ్ నిర్మాణంతో ఎగువన ఉన్న జీఎన్ఆర్ కాలనీ ముంపునకు గురవుతున్నట్లు గుర్తించారు. గత రెండేళ్ల క్రితం స్వర్ణ వాగు నుంచి వరద నీరంతా ఈ కాలనీలోకి చేరి కాలనీ పూర్తిగా నీటిలో మునిగిపోయింది. ప్రజలను ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు వరద నుండి రక్షించిన సంగతి తెలిసిందే. దీంతో ఈ జీఎన్ఆర్ కాలనీ ముంపునకు గురి కాకుండా అధికారులు అన్నిరకాల చర్యలు చేపట్టడం మొదలుపెట్టారు. ఈ కాలనీ నిర్మాణం పూర్తిగా నిబంధనలకు విరుద్ధంగా ఉండటమే కాకుండా స్వర్ణ వాగు పరివాహక ప్రాంతంలోని లోతట్టులో ఉండడం ముంపునకు కారణమవుతుందని అధికారులు నిర్ధారించారు. కాగా ప్రతీ ఏడాది స్వర్ణ వాగు నుంచి వరద ఈ కాలనీలోకి ప్రవేశించడం సహజంగా మారింది. ఈ క్రమంలోనే స్థానికులంతా తమను వరద నుంచి కాపాడాలంటూ ప్రజా ప్రతినిధులను కోరుతూ వస్తున్నారు. సాకెర వద్ద నిర్మించిన చెక్‌డ్యామ్ కారణంగానే ఎగువ నుంచి వచ్చే వరద ప్రవాహం అంతా ఈకాలనీలోకి వస్తోందంటూ మొదటి నుంచి ఇటు అధికారులు అక్కడి స్థానికులు చెబుతూ వస్తున్నారు. ఈ చెక్‌డ్యామ్ ఎత్తును తగ్గిస్తే తమకు వరద ముప్పు ఉండదంటూ కూడా స్థానికులు అప్పట్లో ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కారణంగానే..

శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన గేట్లన్నీ ఒకేసారి పైకెత్తడంతో వరద ఉధృతి స్వర్ణ వాగు వైపునకు వస్తూ వాగు నుంచి ప్రవహించే వరద నీటిని పైకి తోస్తోందని దీనికారణంగానే ఈ కాలనీ మునుకు గురవుతోందని మాజీమంత్రి వాదిస్తున్నారు. ఇటు స్వర్ణవాగు వరద ప్రవాహం అలాగే ఎస్సారెస్పీ నుంచి వాగులోకి వరద నీరు ఒత్తిడితో ప్రవహించడం కారణంగానే నిర్మల్ పట్టణంలోని జీఎన్ఆర్‌కాలనీతోపాటు మరికొన్ని కాలనీలు వరద ముప్పుకు గురవుతున్నాయంటున్నారు. సాకెర చెక్‌డ్యామ్ పైనే అందరూ దృష్టి సారిస్తుండడం చర్చకు తావిస్తోంది.

ముదురుతున్న రాజకీయ వివాదం

సాకెర వద్ద రూ.4కోట్లతో నిర్మించిన చెక్‌డ్యామ్ పేల్చివేత వ్యవహారం ప్రస్తుతం జిల్లాలో రాజకీయ వివాదానికి కారణమవుతోంది. స్థానిక బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి చొరవతోనే ఈ చెక్‌డ్యామ్‌ను అధికారులు అనాలోచితంగా పేల్చివేశారంటూ మాజీమంత్రి ఆరోపణలు చేస్తుండడం ప్రాధాన్యతను సంతరించుకుంటుంది. మాజీ మంత్రి మంగళవారం సాకెర చెక్‌డ్యామ్ వద్దకు వెళ్లి అక్కడ ఆందోళన చేపట్టడమే కాకుండా పేల్చివేతకు సంబంధించిన వివరాలను రైతుల ద్వారా సేకరించడం చర్చనీయాంశమవుతోంది. రైతులకు ఎంతో ఉపయోగపడుతుండడమే కాకుండా భూగర్భజలాలను పెంపొందించేందుకు దోహద పడుతున్న చెక్‌డ్యామ్‌ను ఎలా పేలుస్తారంటూ ఆయన ప్రశ్నించారు. ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి ఒత్తిడి మేరకే విలువైన చెక్‌డ్యామ్‌ను పేల్చివేశారంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేసేందుకే ఆయన ఇలాంటి అనాలోచిత ఆలోచనలను ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. జీఎన్ఆర్ కాలనీ చుట్టూ రిటైనింగ్ వాల్ నిర్మిస్తే వరద ప్రమాదం ఉండదని అది చేయకుండా చెక్‌డ్యామ్‌ను పేల్చ డం సమంజసం కాదని ఆయన వివరిస్తున్నారు. ఉన్నతాధికారులు దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోనట్లయితే వారం రోజుల్లో తాను ఇరిగేషన్ ఆఫీస్ ముందు ధర్నా చేస్తానంటూ ఆయన కూడా హెచ్చరించారు.

తమ ప్రమేయం లేదంటున్న బీజేపీ నేతలు

సాకేర చెక్‌డ్యామ్ పేల్చివేత విషయంలో ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డికి ఎలాంటి ప్రమేయం లేదని అది అధికారులు తీసుకున్న నిర్ణయం అంటూ బీజేపీ నాయకులు వాదిస్తున్నారు. మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి రాజకీయ లబ్ధి కోసం తన మనుగడను నిలుపుకునేందుకే ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని వారు విమర్శిస్తున్నారు. చెక్‌డ్యామ్ ఎత్తు పెంపు కారణంగా జీఎన్ఆర్ కాలనీ ముంపునకు గురవుతుండడమే కాకుండా చాలా గ్రామాల్లో నిపంట పొలాలు సైతం నీట మునుగుతున్నాయన్న అభిప్రాయాలు కూడా ఉన్నాయని బీజేపీ నాయకులు పేర్కొంటున్నారు. మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి రాజకీయ లబ్ధి కోసమే తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలకు పక్కదోవ పట్టిస్తున్నారంటూ వారు ధ్వజమెత్తుతున్నారు.



స్వర్ణ నది పరివాహక ప్రాంతంలో ఉన్న జీఎన్ఆర్ కాలనీ ఇదే (ఫైల్)

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు



క్షతగాత్రులను అంబులెన్స్‌లో తీసుకెళ్తున్న సిబ్బంది

నర్సాపూర్ (జి), జూన్ 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నందన్ గ్రామ ఎక్స్‌రోడ్ వద్ద ఆదివారం మధ్యాహ్నం 3గంటల సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో పంచగూడ గ్రామానికి చెందిన భూమన్న, కళావతి దంపతులకు తీవ్రగాయాలయ్యాయి. ఈ దంపతులు ద్విచక్ర వాహనం పై పంచగూడ నుంచి లోలం గ్రామానికి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. నందన్ గ్రామ ఎక్స్‌రోడ్ వద్ద నిలిపి ఉన్న ఒక లారీని దంపతులు ప్రయాణిస్తున్న బైకు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో దంపతులిద్దరూ రోడ్డుపై పడిపోయారు. భూమన్నకు తల, కాళ్లు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే 108కు సమాచారం అందించడంతో అంబులెన్స్ సిబ్బంది దంపతులకు అక్కడే ప్రథమ చికిత్స అందించింది. అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం నిర్మల్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం భూమన్న ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా.. వారి పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై స్థానిక పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నిలిపిఉన్న లారీని ఎందుకు గమనించలేకపోయారు. లారీ పార్కింగ్ సరిగా ఉందా లేదా అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు. రోడ్డుభద్రత నియమాలను పాటించాలని, ముఖ్యంగా రాత్రివేళ ల్లో నిలిపి ఉన్న వాహనాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

తొమ్మిది మంది పేకాటరాయుళ్ల అరెస్టు

భైంసా, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ డివిజన్ కేంద్రమైన భైంసాలోని కమల థియేటర్ రోడ్డు మార్గంలో గల న్యూసోనా చాంది మార్కెట్ ప్రాంతంలో టౌన్ పోలీసులు ఆదివారం తొమ్మిది పేకాటరాయుళ్లను పట్టుకున్నారు. టౌన్ సీఐ గోపినాథ్, ఎస్ఐ సుప్రియ నేతృత్వంలోని పోలీసుల బృందం పక్కా సమాచారం మేరకు మార్కెట్ ప్రాంతంలో గల పేకాట స్థావరంపై ఆకస్మిక దాడి చేశారు. ఇందులో పేకాట ఆడుతున్న తొమ్మిది మంది పట్టుబడగా వారి వద్ద నుంచి రూ.30,050 నగదును స్వాధీనం చేసుకున్నారు. తొమ్మిదిమంది పేకాటరాయుళ్ల కేసు నమోదు చేసినట్లుగా టౌన్ సీఐ గోపినాథ్ వివరించారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, గురువులు

నిర్మల్‌రూరల్, జూన్8 (ఆంధ్రజ్యోతి): ఎస్ఆర్‌కే హైస్కూల్ 1997-98 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. జిల్లాకేంద్రంలోని ఓ హాల్‌లో పూర్వ విద్యార్థులు అంతా 27ఏళ్ల తర్వాత ఒక్కచోట కలుసుకుని ఒకరికొకరు యోగక్షేమాలు తెలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. తమకు చదువులు నేర్పిన గురువులను, తోటి విద్యార్థులను చూసి భావోద్వేగానికి గురయ్యారు. వారి చిన్ననాటి జ్ఞాపకాలను ఉపాధ్యాయులతో పంచుకున్నారు. 27 ఏళ్ల తర్వాత కూడా తమను గుర్తుంచుకొని సత్కరించడం ఎంతో సంతోషం కలిగించిందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఆటలు పాటలతో పూర్వవిద్యార్థులు ఉల్లాసంగా గడిపారు. ఇలా కలుసుకోవడం సంతోషంగా ఉందని, జీవితంలో ఇదో మధుజ్ఞాపకమని విద్యార్థులంతా చెప్పుకొచ్చారు.

సమీకృత వ్యవసాయంతో అధిక లాభాలు

- జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి విజయలక్ష్మి



మాట్లాడుతున్న డీఆర్డీవో ప్రాజెక్టు డైరెక్టర్ విజయలక్ష్మి



చేపలను పంపిణీ చేస్తున్న నిర్మల్ మార్కెట్‌కమిటీ చైర్మన్

నిర్మల్ రూరల్, జూన్ 8 (ఆంధ్రజ్యోతి) : రైతులు సాంప్రదాయ వ్యవసాయాన్ని కొనసాగిస్తూనే తమకున్న భూముల్లో కొంత సమీకృత వ్యవసాయం కోసం కేటాయిస్తే అధిక లాభాలు పొందవచ్చని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి విజయలక్ష్మి అన్నారు. ఆదివారం మృగశిర కార్తెను పురస్కరించుకుని నిర్మల్ మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో గత తొమ్మిది నెలలుగా పెంచిన చేపలను విక్రయించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజయలక్ష్మి మాట్లాడారు. రైతుల్లో స్ఫూర్తిని కలిగించేందుకు డీఆర్డీఏ ద్వారా నిర్మల్ మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఒక మోడల్ ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్‌ను కొండాపూర్ వద్ద ప్రారంభించామన్నారు. ఇందులో ఫిష్ పాండ్ ఏర్పాటు చేసి 1000 చేప పిల్లలను పెంచడం జరిగిందని తెలిపారు. అలాగే మార్కెట్‌లో డిమాండ్ ఉన్న కూరగాయ పంటలను సాగు చేసి సమాఖ్య మహిళలు ఆర్థికంగా లబ్ధి పొందాలని వివరించారు. ఇలాగే ప్రతి రైతు ప్రత్యేకంగా కొంత భూమిని కేటాయించి చేపలతోపాటు గొర్రెలు, మేకలు, కోళ్ల పెంపకం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని సూచించారు. మొదటి రోజు క్వింటాల్ వరకు కొర్రమీను చేపలను అమ్మడం జరిగిందని, ఈ సందర్భంగా చేపల పెంపకాన్ని చేపట్టిన మహిళా సమాఖ్య సభ్యులను ఆమె అభినందించారు. కార్యక్రమంలో నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ కే. రామ్‌రెడ్డి, డైరెక్టర్ సురేష్, డీపీఎం విజయలక్ష్మి, ఏపీఎం అడ్డిగ భోసు, ఏపీవో రామకృష్ణ, హెచ్ఆర్ మేనేజర్ సుధాకర్, నిర్మల్ మండల సమాఖ్య కార్యదర్శి దండు లక్ష్మి, సీసీలు సంతోష్, నర్సయ్య, భోజనన్న, జ్యోతిర్మయి, రేఖ, సిబ్బంది రవి, సుజాత, వెంకట్, వివిధ గ్రామాల నుంచి వచ్చిన మహిళలు, వీవోఏలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కుభీర్, జూన్8 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం కుభీర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయన్న ఇటీవల మృతి చెందగా.. విషయం తెలుసుకున్న మాజీఎమ్మెల్యే విఠల్‌రెడ్డి ఆదివారం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి కారణా లను అడిగి తెలుసుకొని ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట నాయకులు సంతోష్, విజయ్, రాజన్న, కళ్యాణ్, నాగలింగం, అరవింద్, ధర్మకిరణ్, అరుణ్, ఉన్నారు.

సీసీ రోడ్డు పనుల ప్రారంభం

సారంగాపూర్, జూన్ 8 (ఆంధ్రజ్యోతి) : మండలంలో గల నాగాపూర్ గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామమైన దేవి తండా సీసీ రోడ్డు పనులను ఆదివారం ప్రారంభించారు. ఈ సీసీ రోడ్డు పనులు పూర్తయితే అడెల్లి మహాపోచమ్మ ఆలయానికి వాహనాల్లో వచ్చిపోయే భక్తులకు ఇబ్బందులు ఉండవని తండావాసులు పేర్కొంటున్నారు.

మార్కెట్‌లో మృగశిర కార్తె సందడి

- కొనుగోళ్లతో సందడిగా మారిన చేపల మార్కెట్
- జోరుగా మామిడి పండ్ల కొనుగోళ్లు

భైంసా, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): భైంసా మార్కెట్‌లో ఆదివారం మృగశిర కార్తె సందడి కనిపించింది. మృగశిర కార్తె ప్రవేశించిన సందర్భంగా చేపలు విక్రయించే కేంద్రాలు కొనుగోళ్ల దారులతో కిటకిటలాడాయి. మామిడిపండ్ల కొనుగోళ్ల సైతం జోరుగా కొనసాగాయి. మాంసహారులు మృగశిర కార్తె ప్రవేశించిన రోజు చేపలు తినడం అనాధిగా ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగానే ఇక్కడి చేపల మార్కెట్ సందడిగా కనిపించింది. డిమాండ్‌కు అనుగుణంగా చేపలు లేకపోవడంతో రెట్టింపు ధరలో విక్రయాలు జరిగాయి. ఉదయం నుంచి రాత్రి వరకు చేపల కొనుగోళ్లు ముమ్మరంగా జరిగాయి. శాఖాహారులు మామిడి పండ్లను కొనుగోలు చేసుకొని వాటి రసాలను చేసుకొని సేవించారు. వ్యవసాయదారులు మృగశిర కార్తె ప్రారంభం అవడంతో వర్షాలు కురవడం ఆరంభం అవుతాయనే ఆశతో వానకాలపు సాగు పనులను వేగవంతం చేశారు.



భైంసా మార్కెట్‌లో జరుగుతున్న చేపల కొనుగోళ్లు



మామిడపండ్ల వద్ద కొనుగోలుదారులు



కుస్లిలో బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

నర్సాపూర్(జి), జూన్8 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, పిల్లలకు ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. మండలంలోని కుస్లి, అంజనీ తండా గ్రామాల్లో సోమవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ పాఠశాల ఇన్‌చార్జి హెడ్‌మాస్టర్ పురుషోత్తం, ఉపాధ్యాయులు కొండమడుగు గంగాధర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాల ల్లో చేర్పించి, వారి భవిష్యత్తుకు బలమైన పునాదులు వేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు లభించే సౌకర్యాలు, బోధన ప్రమాణాలపై వారు ప్రత్యేకంగా వివరించారు. నేటి ప్రభుత్వ పాఠశాలలు అన్నివిధాలుగా ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నిలుస్తున్నాయని, అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. అర్హత కలిగిన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఇక్కడ బోధిస్తున్నారని, డిజిటల్ తరగతులు, గ్రంథాలయాలు, ప్రయోగశాలలు, విశాలమైన ఆటస్థలాలు వంటి సదుపాయాలు ప్రభుత్వపాఠశాలల్లో ఉన్నాయని ఉపాధ్యాయులు చెప్పారు. తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల మోజులో పడి అధిక ఫీజులు చెల్లించి ఇబ్బందులు పడకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. గ్రామస్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో బడిబాట కార్యక్రమంలో పాల్గొని, ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను తెలుసుకున్నారు. కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య పెరుగుతుదని ఆశాభావం వ్యక్తం చేశారు.

• సోన్‌లో బడిబాట

సోన్: మండలంలోని మాదాపూర్ గ్రామంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సమన్వయకర్త, కమ్యూనిటీ మొబిలైజింగ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.శ్రీనివాస్‌తో కలిసి గ్రామంలోని బడిఈడు పిల్లల ఇళ్లను సందర్శించారు. గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విశిష్టతను తల్లిదండ్రులకు తెలిపి విద్యార్థులను తమ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లోనే నమోదుచేయాలని సూచించారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలల మాదిరి మార్పు చెందాయన్నారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సదుపాయాలు, వసతులు, డిజిటల్ విద్యాబోధన, ఆటలు, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు మొదలైన వాటిని తల్లిదండ్రులకు వివరించారు. ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలో చేరడానికి సరైన వయస్సు గల పిల్లలను నమోదు చేయడానికి తల్లిదండ్రులతో మాట్లాడి, ఒప్పించారు. కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాదాపూర్‌లో బడి ఈడు పిల్లల ఇళ్లను సందర్శించిన దృశ్యం